పశువులకు 'గాలికుంటు' టీకాలు



అడివిలింగాలలో ..



లింగంపేటలో పశువులకు గాలికుంటు టీకాలు వేస్తున్న జిల్లా పశు వైద్యాధికారి సింహారావు

ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారులు సూచించారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా ఉచిత పశువైద్య శిబిరాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారులు మాట్లాడుతూ.. వర్షాకాలంలో పశువులకు సోకే గాలికుంటు వ్యాధితో పాటు ఇతర వ్యాధుల నివారణకు ఉచితంగా నెల రోజుల పాటు టీకాలు వేస్తున్నట్లు వివరించారు. పాడి రైతులు వారి పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేయించి అనారోగ్యానికి గురి కాకుండా చూసుకోవాలని అన్నారు. జిల్లాలో 42 వైద్య బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే జిల్లాలో 2.50 లక్షల పశువులు ఉన్నట్లు చెప్పారు. – సాక్షి నెట్‌వర్క్



పెద్దకొడప్‌గల్‌లో.. పశువైద్యాధికారి పండరీనాథ్



తాడ్వాయి: కన్‌కల్‌లో.. పశు వైద్యాధికారి రాంచంద్రం



రాజంపేటలో.. పశు వైద్యాధికారి అనిల్ రెడ్డి



గాంధారిలో .. జెడ్పీటీసీ శంకర్ నాయక్



సదాశివనగర్‌లో.. ఎంపీపీ అనసూయ



మద్నూర్‌లో.. పశు సంవర్ధక శాఖ ఏడీ వెంకటేశ్వర్ రెడ్డి

క్లుప్తంగా

రూ.5 లక్షల విరాళం



కామారెడ్డి రూరల్: పట్టణ పరిధిలోని దేవునిపల్లి మల్లన్న ఆలయం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సోమవారం గ్రామానికి చెందిన 10వ వార్డు కౌన్సిలర్ ఉరుదొండ వనిత రూ.5 లక్షలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఆర్థిక సాయం చేసిన కుటుంబ సభ్యులను వీడీసీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. వీడీసీ ప్రతినిధులు మర్కంటి స్వామి, నీలం రాజలింగం, ద్యావరి నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చైతన్య యూత్ క్లబ్ తరఫున..

కామారెడ్డి అర్బన్: పట్టణ పరిధిలోని దేవునిపల్లి శ్రీమల్లన్న దేవాలయం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం గ్రామ చైతన్య యూత్ క్లబ్ తరఫున రూ.31,116ల విరాళాన్ని గ్రామ అభివృద్ధి సంఘానికి అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మీపతి యాదవ్, నీలం రాజలింగం, ద్యావరి నవీన్, నీలం రవికుమార్, హన్మంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించినట్లు మత్తమాల పీహెచ్‌సీ వైద్యుడు శరత్ తెలిపారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని, చేతులను బాగా కడిగి ఆహారం తినాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

భిక్కనూరు గురుకుల పాఠశాలలో..

భిక్కనూరు: స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యమీమా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో సోమవారం విద్యార్థులకు కంటి వైద్య నిపుణుడు హరికిషన్‌రావు ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా కండ్ల కలక 12 మంది విద్యార్థులకు ఉన్నట్లు గుర్తించారు. మందులు పంపిణీ చేసి హోమ్ ఐసోలేషన్‌కు పంపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో రమేశ్, యాదగిరి, ఏఎన్‌ఎం భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు చంద్రకళ, రేణుక, సావిత్రి, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి పాల్గొన్నారు.

గోసంగి సంఘం కార్యవర్గం



భిక్కనూరు: మండల కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీలో గోసంగి కులస్తులు 22 మంది సభ్యులతో సోమవారం సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా అనరాశి దుర్గయ్య, ఉపాధ్యక్షుడిగా తూర్పటి సిద్దయ్య, కార్యదర్శిగా పాపయ్య, కోశాధికారిగా మల్లేశంలను ఎన్నుకున్నారు.

ఈటలకు ఘనస్వాగతం

భిక్కనూరు : నిర్మల్ జిల్లాలో వరద బాధితులను పరామర్శించేందుకు భిక్కనూరు మీదుగా వెళ్తున్న బీజేపీ ఎన్నికల ప్రచార నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్‌కు భిక్కనూరు మండల బీజేపీ నేతలు సోమవారం స్థానిక టోల్‌ప్లాజా వద్ద ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈటలను సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రెడ్డిగారి రమేశ్‌రెడ్డి, నాయకులు అరిగె నర్సింలు, నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తిరుమలేశ్, సాయిరెడ్డి, రంజిత్, తదితరులున్నారు.

పెద్దమల్లారెడ్డి చెరువు నీటి విడుదల

భిక్కనూరు: మండలంలోని పెద్దమల్లారెడ్డి చెరువు నీటిని సోమవారం విడుదల చేశారు. వర్షాకాలం పంటల సాగుకు నీటిని పొదుపుగా వాడుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హన్మంతరెడ్డి, ఎంపీటీసీ సాయాగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ



నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండలంలోని నెమ్లి గ్రామంలో సోమవారం ప్రభుత్వం అందించిన నోట్ పుస్తకాలను సర్పంచ్ పందిరి గంగామణి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలను సైతం ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసిందని, ప్రభుత్వం పాఠశాలలో భోజనం, నోట్ పుస్తకాలు, యూనిఫాంలను అందించి నిరుపేదలు సైతం చదువుకునేలా చేస్తోందన్నారు.

ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఆందోళన



ఆందోళన చేస్తున్న బాధితుడు, పక్కన గ్రామస్తులు

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని రాజీవ్‌పార్క్ ఎదురుగా ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రి ముందు ఆందోళన చేశారు. వివరాలు.. ఓ పత్రికలో రిపోర్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రామారెడ్డి మండలానికి చెందిన తిరుపతిరెడ్డి ఈ ఏడాది ఏప్రిల్ 18న తన పంట పొలం వద్ద జారి పడటంతో ఎముకలు విరిగాయి. దీంతో ఈ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించుకున్నారు. రెండు నెలల్లో పూర్తిగా కోలుకుని నడుస్తారని వైద్యులు తెలిపారని కానీ ఇప్పటి వరకు సమస్య ఎక్కువైందని బాధితుడు తెలిపారు. వేరే ఆస్పత్రిలో చూయించుకుంటే ఆపరేషన్ సరిగ్గా చేయలేదని మళ్లీ ఆపరేషన్ చేయించుకోవాలని వైద్యులు తెలిపారని వాపోయారు. ఈ విషయం గురించి అడిగితే తనపైనే దౌర్జన్యం చేశారన్నారు. తన జీవితం నాశనం చేసిన ఈ ఆస్పత్రిపై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో పోసానిపేట సర్పంచ్ గీరెడ్డి మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై శిక్షణ



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో సోమవారం సీసీలు, వీవోఏలకు చార్టు ద్వారా ఆర్థిక అక్షరాస్యతపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డీపీఎం రవీందర్‌రావు మాట్లాడుతూ..గ్రామాలలో నెలనెలా జరిగే గ్రామ సమాఖ్య సమావేశాలలో మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై సీసీలు అవగాహన కల్పించాలన్నారు. అలాగే చిన్న సంఘాల సమావేశాలలో వీవోఏలు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం రవీందర్, మండల సమాఖ్య అధ్యక్షులు సుజాత, సీసీలు, అకౌంటెంటు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల మంజూరు చేయండి

దోమకొండ: మండల కేంద్రానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరుతూ సోమవారం విద్యార్థులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విద్యార్థులు ధర్నా నిర్వహించి నినాదాలు చేశారు. డిగ్రీ కళాశాల కోసం గతంలో వంద రోజుల పాటు దీక్షలు చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అరగంట పాటు కాలేజీ ముందు ధర్నా చేసి అనంతరం ప్రిన్సిపల్ జైపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

అనుమతి లేదనడం అప్రజాస్వామికం



కామారెడ్డి టౌన్: విద్యా సంస్థలలోకి విద్యార్థి సంఘాలను, మీడియాను అనుమతించవద్దని అనడం అప్రజాస్వామ్యమని భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జీవీఎం. విఠల్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడారు. సమస్యలు పరిష్కారం చేయకుండా మీడియా, విద్యార్థి సంఘాలను రావొద్దని నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా ఇలాంటి నిర్ణయాలు చేయలేదని గుర్తు చేశారు. నేతలు ప్రసన్న కుమార్, యశ్వంత్, పెరుమాండ్ల బుల్లెట్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె



సాక్షి నెట్‌వర్క్ : జీపీ కార్మికుల సమ్మె జిల్లాలో కొనసాగుతోంది. సోమవారం సమ్మెలో భాగంగా పలు చోట్ల ఒంటి కాలిపై నిల్చుని, కొన్ని చోట్ల భిక్షాటన చేసి పారిశుధ్య కార్మికులు నిరసన తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కనీసం వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. పలు పార్టీల నేతలు మద్దతు తెలిపారు.

షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



కామారెడ్డి రూరల్: ఉగ్రవాయి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన 60 మంది యువకులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ పాత శివ కృష్ణమూర్తి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు సందీప్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పిండ ప్రదానం



పిండ ప్రదానం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బాన్సువాడ: సీఎం కేసీఆర్ చిత్రపటానికి సోమవారం బాన్సువాడలో కాంగ్రెస్ నాయకులు పిండ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాసుల బాల్‌రాజ్ మాట్లాడుతూ.. వర్షాల కారణంగా రైతులు ఇబ్బందుల్లో ఉంటే సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌లో సేదతీరడం శోచనీయమన్నారు. వరదల్లో చిక్కుకుని మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖలేక్, మంత్రి గణేష్, హన్మండ్లు, అఫ్రోజ్, వెంకన్న, తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

స్వీపర్ల డిమాండ్లను నెరవేర్చాలి

కామారెడ్డి రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్ టైం స్వీపర్ల డిమాండ్లను వెంటనే ప్రభుత్వం నెరవేర్చాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వీఎల్ నర్సింహారెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయన్నలు అన్నారు. కామారెడ్డి ఆర్డీవో కార్యాలయం వద్ద చేపట్టిన రిలే దీక్షలు సోమవారం నాటికి 36వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్ జిల్లా శాఖ తమ పూర్తి మద్దతును తెలిపాయి. స్వీపర్లు బాలయ్య, అశోక్, మునీరోద్దిన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

మద్నూర్(జుక్కల్): సోమలింగాల శివాలయంలో సోమవారం అధిక శ్రావణ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆలయంలో శివుడికి అభిషేకాలు చేశారు.

ఉన్నత స్థానానికి ఎదగాలి

బీబీపేట: ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వ్యక్తిత్వ వికాస వేదిక శిక్షణ నైపుణ్యుడు, ఐఏఎస్ కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు రాఘవేంద్ర అన్నారు. ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పెరమాండ్ల ఆధ్వర్యంలో ఐఐఐటీ సీట్లు పొందిన 33 మంది విద్యార్థులకు ఏర్పాటు చేసిన సన్మాన సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పెరమాండ్ల, ఎంపీపీ బాలమణి, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

డీఎస్‌వో, ఏఎస్‌వోలను కలిసిన రేషన్ డీలర్లు

కామారెడ్డి రూరల్: కామారెడ్డి డీఎస్‌వో మల్లికార్జున్‌బాబు, ఏఎస్‌వో నిత్యానంద్‌లను సోమవారం కామారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కమిటీ సభ్యులు వారిని శాలువా, పూలమాలలతో సత్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు గౌరిశెట్టి రాజు, జిల్లా కార్యదర్శి లకిడి శంకర్‌రావు పటేల్, న్యాయ సలహాదారుడు అశోక్ జైన్, ఉపాధ్యక్షుడు లక్ష్మీరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్‌ను కలిసిన సెన్సార్ బోర్డు మెంబర్

కామారెడ్డి రూరల్: కామారెడ్డి పట్టణానికి చెందిన సెన్సార్ బోర్డు మెంబర్(సీబీఎఫ్‌సీ) రామకృష్ణ గుప్తా తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకె అందజేశారు.

పాఠశాలలకు వాలీబాల్, నెట్‌ల పంపిణీ

మద్నూర్(జుక్కల్): మండలంలోని మేనూర్, పెద్ద ఎక్లార, డోంగ్లీ మండలంలోని లింబూర్, డోంగ్లీలోని ప్రభుత్వ పాఠశాలలకు సోమవారం పీజీ హెడ్మాస్టర్ సీతయ్య వాలీబాల్, నెట్‌లను అందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయాలనే ఉద్దేశంతో ఈ కిట్లు అందించినట్లు దాత పేర్కొన్నారు.

పాఠశాలలో డెంగీ నివారణ మందులు..

రామారెడ్డి: డెంగీ నివారణ కోసం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 164 విద్యార్థినులకు రామారెడ్డి ఆయుర్వేదిక్ వైద్యాధికారి చైతన్య మందులను అందజేశారు. అనంతరం వైద్యాధికారి చైతన్య మాట్లాడారు. వ్యాధులు రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయుష్ వైద్య సిబ్బంది శ్రీహరి, దోమల శ్రీధర్, టీచర్లు భాగ్యలక్ష్మి, రజిత, జ్యోతి పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలి



కంబపూర్‌లో బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న కార్మికులు



ధర్మారెడ్డి జీపీ రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీవో

పిట్లం(జుక్కల్): మండలంలోని కంబపూర్‌లో వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత సీజనల్ వ్యాధులు దరిచేరకుండా పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ కవితా పాటిల్ మాట్లాడుతూ.. పంచాయతీ పరిధిలోని ప్రతి కాలనీలో మురికి కాలువలు శుభ్రం చేయిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి తుకారాం పాల్గొన్నారు.

లింగాయిపల్లిలో..

కామారెడ్డి రూరల్: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీవో మలహరి సూచించారు. సోమవారం లింగాయిపల్లిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా జీపీ రికార్డులను పర్యటించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి అనిల్ ఉన్నారు.

ధర్మారెడ్డి జీపీలో..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): గ్రామంలో ప్రతిరోజూ పారిశుధ్య పనులు నిర్వహించాలని నాగిరెడ్డిపేట ఎంపీవో శ్రీనివాస్ సూచించారు. ధర్మారెడ్డి జీపీ కార్యాలయాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు. పలురి కార్డులను ఆయన పరిశీలించారు.ఆయన వెంట కార్యదర్శి సత్యనారాయణ ఉన్నారు.

ప్రజావాణి ఫిర్యాదుపై విచారణ



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని ఎల్లారెడ్డి డీఎల్‌పీవో సురేందర్ సూచించారు. అక్కంపల్లి జీపీ కార్యాలయాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. నీరు నిల్వ ఉన్నప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలని ఆయన ఆదేశించారు. మురికి కాలువల వెంట బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని చెప్పారు. అనంతరం గ్రామానికి సంబంధించి ప్రజావాణిలో నమోదైన ఫిర్యాదులపై ఆయన విచారణ జరిపారు. ఆయన వెంట నాగిరెడ్డిపేట ఎంపీవో శ్రీనివాస్, సర్పంచ్ లక్ష్మి, జీపీ కార్యదర్శి క్రిష్ణవేణి ఉన్నారు.

అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేస్తాం

- కాంగ్రెస్ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి



నిరసన దీక్షలో మాట్లాడుతున్న సుభాష్‌రెడ్డి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): తమ పార్టీ అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేస్తామని, ఇల్లులేని వారికి రూ.5 లక్షలతో ఇల్లు నిర్మించి ఇస్తామని కాంగ్రెస్ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. నాగిరెడ్డిపేట మండలకేంద్రంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష–వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండల కేంద్రంలో 2017లో ప్రారంభించిన 24 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు నేటికీ పూర్తి కాకపోవడం దురదృష్టకరమన్నారు. గడిచిన ఎన్నికలలో ఎల్లారెడ్డి ప్రజలు విరాళాలిచ్చి ఎమ్మెల్యేగా సురేందర్‌ను గెలిపించారని, కాని ఆయన నియోజకవర్గ ప్రజలను మోసంచేసి అధికార పార్టీకి అమ్ముడుపోయారని ఆరోపించారు. మండల కేంద్రంలో ఇళ్ల నిర్మాణం పేరిట ఇసుకను అమ్ముకున్నట్లు తన వద్ద ఆధారాలున్నాయని, సమయం వచ్చినప్పుడు వాటిని బయటపెడతానని అన్నారు. అనంతరం బోధన్–హైద్రాబాద్ ప్రధాన రహదారిపై వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు.

కాంగ్రెస్ మండలాధ్యక్షుడిపై కేసు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ధనుంజయ్‌తోపాటు ఆయన అనుచరులపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై రాజు తెలిపారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలపెట్టిన వంటావార్పు కార్యక్రమంలో భాగంగా ధనుంజయ్ తోపాటు ఇతర నాయకులు వాహనాలను, టేబుల్స్‌ను బోధన్–హైద్రాబాద్ ప్రధాన రహదారిపై అడ్డంగా ఉంచి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడంతో 341 సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.

ఎస్సైలుగా బాధ్యతల స్వీకరణ



నాగిరెడ్డిపేట ఎస్సై రాజు, భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట ఎస్సై సాయిరెడ్డి, దేవునిపల్లి ఎస్సై రాజు

నాగిరెడ్డిపేట/భిక్కనూరు/బీబీపేట/కామారెడ్డిక్రైం/సదాశివనగర్: జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్లలో సోమవారం ఎస్సైలు పదవీ బాధ్యతలు స్వీకరించారు. నాగిరెడ్డిపేట ఎస్సైగా రాజు, భిక్కనూరు ఎస్సైగా సాయి కుమార్, సదాశివనగర్ ఎస్సైగా రాజు, బీబీ పేట ఎస్సైగా సాయిరెడ్డి, దేవునిపల్లికి రాజు బాధ్యతలు చేపట్టారు. వారికి తోటి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

సమాచారం..

నేడు సత్యనారాయణ వ్రతాలు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లి శ్రీరమా సత్యనారాయణ స్వామి ఆలయంలో పున్నమి సందర్భంగా ఉదయం 9గంటలకు సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు శ్రీనివాస్‌రావు తెలిపారు.

శ్రీనవదుర్గ వ్రతం..

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి తూర్పు హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీశారదామాత అమ్మవారి ఆలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు శ్రీనవదుర్గ సామూహిక వ్రతం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

4న లక్ష గాజుల పూజ

కామారెడ్డిఅర్బన్: సిరిసిల్ల రోడ్డులోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆగస్టు 4న పట్టణ ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, శ్రీవాసమాంజ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో లక్ష గాజుల పూజ, అలంకరణ ఉత్సవం నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ తెలిపారు. వివరాలకు 9440090040.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి



బీబీపేట: బీబీపేటలో నూతనంగా మంజూరైన ఇంటర్ కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఇంటర్ కళాశాల కోసం పలు భవనాలను పరిశీలించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఇంటర్ కళాశాల కోసం చేయాల్సిన పనులను చర్చించారు. మండల కేంద్రంలోని టీఎస్ఎస్ఆర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ల కోసం ఒక గదిని కేటాయించామని, ఆగస్టు 5 లోపు విద్యార్థులు దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ బాలమణి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.